# 124

III

Total No. of Questions - 21
Total No. of Printed Pages - 2

Regd. No.

## Part - III
## CHEMISTRY, Paper - I
## (Telugu Version)

*Time : 3 Hours* | *Max. Marks : 60*

**గమనిక :** ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి.

1) సెక్షన్ 'A' నుండి **అన్ని** ప్రశ్నలకు, సెక్షన్ 'B' నుండి **ఆరు** ప్రశ్నలకు మరియు సెక్షన్ 'C' నుండి **రెండు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

2) సెక్షన్ 'A' లోని క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల ప్రశ్నలు **"అతిస్వల్ప"** సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **రెండు** మార్కులు. ప్రతి సమాధానము 5 పంక్తులకు పరిమితము. ఈ ప్రశ్నలన్నింటిని తప్పనిసరిగా ఒకేచోట అదే వరుసలో సమాధానములు వ్రాయాలి.

3) సెక్షన్ 'B' లోని క్రమసంఖ్య 11 నుండి 18 వరకు గల ప్రశ్నలు **"స్వల్ప"** సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **నాలుగు** మార్కులు. ప్రతి సమాధానము 10 పంక్తులకు పరిమితము.

4) సెక్షన్ 'C' లోని క్రమసంఖ్య 19 నుండి 21 వరకు గల ప్రశ్నలు **"దీర్ఘ"** సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **ఎనిమిది** మార్కులు. ప్రతి సమాధానము 40 పంక్తులకు పరిమితము.

5) సెక్షన్ 'B' మరియు 'C' ప్రశ్నలకు అవసరమున్న చోట్ల బొమ్మలు గీయవలెను.

### సెక్షన్ - A

$10 \times 2 = 20$

**సూచన :** అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయవలెను.

1. భూతాపం కలుగుటకు ఏవేని రెండు ప్రతికూల ప్రభావాలు వ్రాయండి.

2. సింక్ మరియు గ్రాహకంను నిర్వచించండి.

3. తలతన్యత మరియు స్నిగ్ధత పై ఉష్ణోగ్రత ప్రభావంను తెల్పి, దానికి కారణము వ్రాయుము.

4. $K_2Cr_2O_7$ లోని '$Cr$' ఆక్సీకరణ సంఖ్యను కనుగొనుము.

5. నీటి అయానిక లబ్ధం ను నిర్వచించండి.

6. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనగానేమి?

7. $CO_2$ వాయువు యొక్క నాలుగు ఉపయోగాలు వ్రాయుము.

8. ప్రకృతిలో క్షారలోహాలు స్వేచ్ఛ స్థితిలో ఎందుకు దొరకవు?

9. గ్రాఫైట్ మంచి విద్యుత్ వాహకం ఎందువలనో తెల్పండి.

10. ఈ క్రింది సమ్మేళనంలో ప్రతికార్బన్ యొక్క సంకరకరణంను వ్రాయండి.

$$HC \equiv C - CH = CH_2$$

## సెక్షన్ - B $\qquad 6 \times 4 = 24$

**సూచన :** ఈ క్రింది వానిలో **ఆరు** ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.

11. గ్రాహం వాయు వ్యాపన నియమాన్ని తెల్పి, వివరించండి.

12. ఒక కార్బన సమ్మేళనంలో 12.8% కార్బన్, 2.1% హైడ్రోజన్, 85.1% బ్రోమిన్ ఉంటాయి. దాని అణుభారం 187.9 దాని అణుఫార్ములాను కనుగొనండి. (ప.భా. $C = 12, H = 1, Br = 80$)

13. హైడ్రోజన్ బంధం అనగానేమి? విభిన్న హైడ్రోజన్ బంధాలను ఉదాహరణలతో వివరించండి.

14. హెస్ ఉష్ణ సంకలన నియమం నిర్వచించి, ఉదాహరణతో వివరించండి.

15. సజాతి మరియు విజాతి సమతాస్థితులు అనగానేమి? ఒక్కొక్క దానికి రెండు ఉదాహరణలు వ్రాయుము.

16. డై హైడ్రోజన్ ($H_2$) యొక్క ఏవైన నాలుగు ఉపయోగాలను వ్రాయుము.

17. డై బోరేన్ నిర్మాణమును వివరింపుము.

18. ద్విధృవ భ్రామకాన్ని నిర్వచించండి. $BF_3$ అణువు ద్విధృవ భ్రామకం సున్నా ఎందువలనో తెల్పుము.

## సెక్షన్ - C $\qquad 2 \times 8 = 16$

**సూచన :** ఈ క్రింది వాటిలో ఏవేని **రెండు** ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.

19. హైడ్రోజన్ పరమాణువు బోర్ నమునా ప్రతిపాదనలు ఏమిటి? బోర్ సిద్ధాంతం ప్రకారం హైడ్రోజన్ వర్ణపటంలోని గీతలను వివరించండి.

20. విస్తృత ఆవర్తన పట్టికలోని మూలకాలను $s, p, d, f$ బ్లాక్‌లుగా వర్గీకరించుటను వివరింపుము.

21. ఈ క్రింది చర్యలకు సమీకరణములతో సహా వ్రాయండి.

    a) ఉర్ట్జ్‌చర్య

    b) ఇథిలీన్ పాలిమరీకరణము

    c) ఎసిటిలీన్ నీటితో సంకలనచర్య

    d) బెంజీన్ నైట్రేషన్ చర్య